## చదువును విస్మరించకూడదుః చైర్ పర్సన్



**సూర్యాపేట టౌన్ జూన్ 30 మనం న్యూస్ః** ప్రతి ఒక్కరు తమ జీవితాలలో చదువును విస్మరించకుండా ఆయుధంగా చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలోని 4వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గోని మాట్లాడారు. నిమ్నా జాతుల పుట్టి ఎన్నో కష్టాలు ఎదుర్కోంటున సమయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతికి గొప్ప సందేశాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో భారత రాజ్యాంగాన్ని రచించాడన్నారు. నేటి యువతకు అంబేద్కర్ స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే సిఎం కేసిఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాడన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సారధ్యంలో పేట జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లక్ష్మి మకట్‌లాల్, డీఈ సత్యరావు, మున్సిపల్ సిబ్బంది గౌస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.




మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం । 1 । జులై । 2023 । పేజీలు : 6


# ఆపరేషన్.. ముస్కాన్




- బాలలకు స్వేచ్ఛ.. వికాసం కల్పించాలి
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత
- జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు

**నల్గొండ, జూన్ 30( మనం ప్రతినిధి) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో జూలై 1 నుండి నెల రోజుల వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమానికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా ఎస్పీ అపూర్వ రావు అధ్వర్యంలో సమన్వయం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి అని అన్నారు. ఈ జూలై 1వ తేదీ నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మూడు సబ్ డివిజన్లో పోలీస్, లేబర్, చైల్డ్ కేర్, రెవెన్యూ, హెల్త్, శిశు సంక్షేమం అధికారులతో సమన్వయంగా కలిసి బృందంగా ఏర్పడి తప్పి పోయిన బాల బాలికలను గుర్తించుట,పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హొటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే అలాంటి వారిని గుర్తించి సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు.నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న పోలీసులకు, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ గారు కోరినారు. ఇలాంటి పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం, లేదా స్టేట్ హొమ్ కు పంపించడం జరుగుతుందిని అన్నారు. ఎక్కడైనా బాలకార్మికులను చూసినప్పుడు, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ సమావేశంలో డిడబ్ల్యుఓ కృష్ణవేణి గారు, డిసిపివో గణేష్ గారు, చైర్మన్ -కృష్ణ గారు,నల్గొండ , మిర్యాలగూడ, దేవరకొండ లేబర్, చైల్డ్ లైన్ -ఆంజనేయులు, గోపాల్ రావు గారు మరియు మిగతా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో వైద్య రంగం ఎంతో పురోగతి

- నాడు 75 నుండి నేడు 575 మంది వైద్యులు విధులు నిర్వహిస్తున్న వైనం
- కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి చికిత్స
- మంత్రి చోరువతోనే పేటలో వైద్య కళాశాల
- డాక్టర్స్‌డే సందర్భంగా మనంతో డా. ఆదుర్తి రమేష్.....

**సూర్యాపేట జూన్ 30 మనం ప్రతినిధిః** సూర్యాపేట జిల్లాగా ఏర్పడిన నాటి నుండి వైద్య రంగంలో ఎంతో పురోగతిని సాధిస్తువస్తుందని డాక్టర్ ఆదుర్తి రమేష్‌చంద్ర అన్నారు. శుక్రవారం డాక్టర్స్ డే ను పురస్కరించుకుని మనం పత్రికతో మాట్లాడుతూ....... 2014 కు ముందు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసేందుకు 75 మంది డాక్టర్లు మాత్రమే అందుబాటులో ఉండేవారని, కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని, తెలంగాణ రాష్ట్రంలో సూర్యాపేట నుండి శాసన సభ్యులుగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విజయం సాధించి విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తు పేట జిల్లాను అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి చేస్తున్నారడంలో సందేహంలేదు. ముఖ్యంగా వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి శాస్వత పరిష్కారం చూపారు. అనితర సాధ్యమైన ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసి పేట నడిబొడ్డున ఉన్న వైద్య కళాశాల కేవలం వైద్యం అందించడమే కాదు, ఈ ప్రాంత వాసులు ఎదుర్కోంటున్న వ్యాధులకు కారణాలను పరిశోధించి, వాటికి తాత్కలిక, శాస్వత పరిష్కరాలు ఆలోచించి ఆచరించే యంత్రాంగం మన ప్రాంతానికి రావడం ఎంతో గర్వకారణం. వైద్య విద్యార్థుల బోధన విషయం అందరికి తెలిసిందే. మెడికల్ కళాశాల వస్తే సూమారు పది లక్షల మంది జనాబాకు వైద్య సధుపాయం అందజేయడం జరుగుతుంది. పేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించడం శుభపరిణామం. వైద్య సేవలను అందించే సంఖ్యలోకి వస్తే వైద్యం అందించే వివిధ భాగాలలో పని చేస్తున్న వైద్యుల సంఖ్య సూమారు 575 మంది, అంటే గతంతో పోలిస్తే 7 రే ట్లు అధికమన్నట్లు అర్థమవుతుంది. మాత శిశు కేంద్రాలు, కరోనా విపత్కర సమయంలో ప్రజలు ప్రాణాలతో బిక్కుబిక్కుమంటు గడుపుతున్న సమయంలో 7 వేల మంది రోగులు దాదాపు 60వేల మంది అవుట్ పెషెంట్లకు చికిత్సను అందించడం చారిత్రకమైన విషయంగా చెప్పవచ్చు. అదేకాకుండా అన్ని విభాగాల శస్త్ర చికిత్సలు ప్రభుత్వ వైద్య కళాశాలలో అందుబాటులోకి రావడం మంచి శుభపరిణామం. రాత్రి పగలు అనే తేడా లేకుండా వైద్య సేవలను అందించే ప్రతి వైద్యునికి డాక్టర్స్‌డే శుభకాంక్షలు.

**డాక్టర్ విఠల్ స్ఫూర్తితో ముందుకెళ్తాం**

పేదల వైద్యుడిగా నాటితరంలో గుర్తింపు పొందిన డా. విఠల్ తనకు స్ఫూర్తిదాయకమన్నారు. నాటి రోజుల్లో పేద బడుగుబలహీనన వర్గాల ప్రజలకు తనవంతు సేవ చేసేందుకు..... ప్రజా వైద్యశాలను నిర్మించి సూర్యాపేట పట్టణంలోనే కాకుండా తుంగతుర్తి నుండి వచ్చే బీద ప్రజలకు ఖర్చులేకుండానే వైద్యం చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ డాక్టర్ విఠల్ అని, అంతేకాకుండా అభ్యూదయ భావాలు కలిగిన వ్యక్తిగా ఎర్రజెండా సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లిన మహోన్నతవ్యక్తి జీవితం తనకు స్ఫూర్తిదాయకమని డాక్టర్స్ డే సందర్భంగా స్మరించుకున్నారు.



# మోదీతోనే అభివృద్ధి సాధ్యం: భాజపా మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ యాదవ్

## .....కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకీ తీసుకపోవాలి

**చింతపల్లి జూన్ 30(మనం న్యూస్):** దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చింతపల్లి మండల భాజపా అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో శక్తి ఇన్‌ఛార్జిలతో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజాధనాన్ని లూటీ చేస్తూ....కేవలం రాజకీయలబ్ధి కోసమే కాలయాపన చేస్తున్న కుటుంబ పరిపాలనను ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకీ తీసుకపోయేందుకు తగిన కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కర్ణాటక నుంచి వచ్చిన విస్తారక్ రఘురాం, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పోలేపల్లిరాంనగర్ గ్రామ సర్పంచి కాసోజు



బ్రహ్మచారి, భాజపా నాయకులు కట్ట సైదులు,పాల్గొన్నారు.

# హైజీన్ కిట్లు అందజేత

**సూర్యాపేట టౌన్ జూన్ 30 మనం న్యూస్:** యూత్ ఫర్ సేవ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కిషోర బాలికలకు ఆరోగ్యం, రుతుక్రమ పరిశుభ్రత అంశాలపై అవగాహన సదస్సును శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా గైనకాలజిస్టు డా. బెల్లంకొండ ప్రియాంకప్రేమ్ పాల్గొని మాట్లాడారు. కిశోర బాలికలు తమ రుతుక్రమ సమస్యలను, సందేహాలను నిర్భయంగా, నిస్సంకోచంగా ఇంట్లోని తల్లులకు, పాఠశాలలోని ఉపాధ్యాయితో చర్చించాలని అన్నారు. ఋతుక్రమ పరిశుభ్రతను పాటించాలని, మానసిక ప్రశాంతత, ఐరన్, ప్రోటీన్‌లతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినలకు హైజీన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి, ఉపాధ్యాయులు పద్మశ్రీ, దీపాదేవి, ఇంది సత్యవతి, జ్యోతి, ఝాన్సీరాణి, ప్రమీల , ఇందిరమ్మ, టిపియుఎస్ జిల్లా




అధ్యక్ష, కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి అసెంబ్లీ బరీలో పోటీ చేస్తా

**తుంగతుర్తి జూన్ 30 మనం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర సాధనకోసం విద్యార్థి ఉద్యమ నాయకునిగా సిఎం కేసిఆర్‌తో సమానంగా పోరాటం చేశానని, బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని, తాను జూలై 2వ తేదీన ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నాయకునిగా ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్రసాధనలో ప్రత్యేక భూమికను పోషించానన్నారు. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. తనను స్థానికుండు, స్థానికేతరుడనే సమస్య ఉండదని, ఎక్కడి నుండైనా పోటీ చేయవచ్చునని, తప్పకుండా ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని అన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాలను పర్యటిస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ కార్యదర్శి మహేందర్, ఇమ్మడి సుధాకర్, అనిల్



రాంబాబు, సైదులు, మల్లేష్, పరుషురాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

**పెన్‌పహాడ్ జూన్ 30 మనం న్యూస్:**
రాష్ట్రంలో గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని, ఎంపిపి నెమ్మాది బిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యలయంలో ఎంపిపి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభసమావేశంలో పాల్గొని మాట్లాడుతూ...... తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దేశంలో ఎక్కడాలేని విధంగా గ్రామాలు అభివృద్ధి చెందాయని, మిషన్ భగీరథతో ఇంటింటికి త్రాగునీరును అందిస్తున్నామని, కాళేశ్వర జలాలతో సాగునీరు అందించి బీడు భూములను పంటభూములుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమతమ నివేధికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు, ఎంపిడిఓ




శ్రీనివాస్, వైస్ ఎంపిపి సింగారెడ్డి, ఎంపిఓ నరేష్, ఎఓ కృష్ణ సందీప్, ఎంఈఓ రవి, ఎపిఓ రవి, నాయకులు వెన్నె సీతరాంరెడ్డి, జానకిరాంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

**సూర్యాపేట టౌన్ జూన్ 30 మనం న్యూస్:** ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయంలో ఉన్న రోజు విడిచి రోజు గంటన్నర త్రాగునీరు అందించిన నాటి రోజులే బాగుండేవని వివిధ వార్డుల ప్రజలు చెబుతున్నారని, ప్రజలకు త్రాగునీరే కాకుండా ఇతరత్ర అన్ని అవసరాలకు తగినట్లుగా నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట పట్టణంలో గత 4 రోజులుగా మంచినీరు రావడంలేదని, దీంతో పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నెలలలో 2, 3 సార్లు మోటర్లు రిపేరు పేరుతో ప్రజలను అవస్థలకు గురి చేస్తున్నారని అన్నారు. పట్టణ అవసరాలకు తగినట్లుగా మంచినీరు సరఫరాను చేయడంలో సంబంధిత వ్యవస్థ పూర్తిగా విఫలం చెందిందని, మంచినీరు సరఫరా విషయంలో సగం నీరును విడుదల చేయడంతో వార్డులలోని ప్రజలకు 2, 3 రోజులు, కొన్ని వార్డులలో వారానికి అర్థగంట, పావుగంట నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. పట్టణ ప్రజలకు మోటార్లు రిపేరు సమయంలో ట్యాంకర్లతో తూతూమంత్రంగా నీటిని సప్లై చేస్తున్నారని, ఇకనైన పట్టణ ప్రజల అవస్థలను తీర్చాలని, దోసపహాడ్ ఫిల్టర్ బెడ్ ద్వారా మంచినీరును పట్టణానికి తీసుకుని వచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్‌లు కక్కిరేణి శ్రీనివాస్, శైలేందర్, నాయకులు లింగస్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లడం సహజం



**తిరుమలగిరి జూన్ 30 మనం న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తి బదిలీపై ఏదో ఒక చోట నుండి మరో చోటుకు వెళ్లడం సహజమని జిల్లా వ్యాధినిరోధక టికాల అధికారి డా. పెండెం వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తు, పదోన్నతి పొంది బదిలీపై గురుస్వామి, సంధ్యారాణి, పూలమ్మలకు సిబ్బంది ఘనంగా సన్మానం నిర్వహించి వీడోకోలు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... విధులు నిర్వహించే చోట ప్రజలకు మంచి సేవలను అందించి వారి మన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, ఆయూష్ డా. పద్మవతి, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నివేధన సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు



**తుంగతుర్తి జూన్ 30 మనం న్యూస్:** తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ ప్రగతి నివేధన భారీ బహిరంగ సభకు విచ్చేసిన పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మంత్రి కేటిఆర్ స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్‌కు మద్దతు తెలుపుతు సభను విజయవంతం చేసిన మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు, మహిళలకు, ముఖ్యంగా రైతు సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతున్నానని, ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య శుక్రవారం తెలిపారు.

# కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**హుజూర్‌నగర్,జూన్30,(మనంన్యూస్):** ఈనెల 3న సూర్యపేట జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టణంలో గత 10సంవత్సరాల క్రితమే సుమారు రూ. 100కోట్లు ఖర్చుపెట్టి 2వేల కుటుంబాలకు సరిపడా గృహాలు నిర్మాణం చేసి అసంపూర్తిగా వదిలిపెట్టినటువంటి ప్రభుత్వం బీఆర్ఎస్, కాంగ్రెస్ వారు రాజకీయ దోబూసులాడుకుంటూ ఇండ్లు లేనటువంటి పేదప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మేళ్ళచెర్వు, బూరుగడ్డ, సీతారాంపురం గ్రామంలలో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసి అర్హులైన ప్రజలందరికి ఇవ్వాలని, గృహలక్ష్మీ పథకం క్రింద రూ. 3లక్షలు కాకుండా రూ. 6లక్షలు ఇవ్వాలని, స్థలం లేనివారికి ఇంటిస్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీసభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పట్టణ కార్యదర్శి తుమ్మకొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, నర్సింగ్ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

## పార్టీకి రాజీనామా చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మందుల సామేలు

**జాజిరెడ్డిగూడెం, జూన్30(మనం న్యూస్):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికార బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మందుల సామేలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. 2001టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చేరి ఉమ్మడి నల్లగొండ జిల్లా టీఆర్ఎస్ ఎస్సీసెల్ విభాగం అధ్యక్షులుగా రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులుగా పనిచేశారు. 2014, 2019లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి అంసెబ్లీ టికెట్ ఆశించారు. కానీ సామేల్‌కు నిరాశ ఎదురైంది. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన ప్రగతి నివేధన సభలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ మూడోసారి కిశోర్‌ను గెలిపించాలని చెప్పారు. దీంతో కలత చెందిన మందుల సామేల్ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లిలోని శ్రీరామఫంక్షన్‌హాల్ నందు కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2001 నుంచి పార్టీ కోసం పనిచేసిన నన్ను కాదని కిశోర్‌కు టికెట్ కేటాయించడం ఎంత వరకు సమంజసమన్నారు. నా సొంత మండలం, నియోజకవర్గంలో నాకు ఆహ్వానం లేక పోవడం బాధకరమన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన నాపై కక్షకట్టిన మంత్రి జగదీష్‌రెడ్డి నన్ను పోటీ దారుడిగా భావించి టికెట్ దక్కకుండా చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు.



# దివ్యాంగులకు నోట్,ఆటలపుస్తకాలు పంపిణీ

**హుజూర్‌నగర్,జూన్30,(మనంన్యూస్):** పట్టణంలోని దివ్యాంగుల కేంద్రంలో డా. మీరా దివ్యాంగులకు నోట్,ఆటల పుస్తకాలు పంపిణీ చేశారు. భవిత దివ్యాంగుల కేంద్రానికి రూ. 30వేలతో రంగులు, బొమ్మలు వేయించిన దాతలై మాజీమున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఇనుకుర్తి అనీల్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సైదానాయక్ హజరై మాట్లాడుతూ.... చిన్నారులలో వైకల్యం చూడవద్దని వారికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, భవిత కేంద్రాలను కూడా ఉపయోగించుకోవాలన్నారు. భవిత కేంద్రాలకు దాతల సహకారం మరువలేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రాధాదుర్గా, పీఎస్ ప్రధానోపాధ్యాయులు యతిపతిరావు, ఐఈఆర్పి శ్రీనివాస్, సీఆర్పి సైదులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ బోల్తా- బాలుడు మృతి

**హుజూర్‌నగర్,జూన్30,(మనంన్యూస్):** మండల పరిధిలోని వేపలసింగారం గ్రామానికి చెందిన షేక్. నాగుల్‌మీరా శుక్రవారం పొలం దున్నటకు తన యొక్క టీఎస్ 05 ఈసీ 9719 నెంబర్ గల ట్రాక్టర్ పై తన కుటుంబ సభ్యులు భార్య ఆమిన, తండ్రి హుస్సేన్ పెద్ద కుమారుడు అంజద్, చిన్నకుమారుడు తన్వీర్‌లను ఎక్కించుకుని వెళ్తుండగా మార్గం మధ్యలో సోము సోమిరెడ్డి పొలం వద్దకు వెళ్ళగానే సడన్‌గా ట్రాక్టర్ ఆదుపు తప్పి పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్ళి బోల్తా పడగా నాగుల్‌మీరా పెద్దకుమారుడు షేక్. అంజద్(7) అక్కడిక్కడే మరణించగా, నాగుల్‌మీరాకు, అతని భార్య ఆమిన, తండ్రి హుస్సేన్‌కు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని మృతుని బాబాయ్ షేక్. ఫరీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



# ఘనంగా శ్రీ వీరగంగా తల్లి బోనాల పండుగ



**గరిడేపల్లి,జూన్30,(మనంన్యూస్):** మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామంలో ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో జరిగే శ్రీ వీరగంగా తల్లి బోనాల పండుగ అంగరంగ వైభవంగా గ్రామస్తుల నడుమ భాజా భజంత్రీలతో నిర్వహించారు. గ్రామసర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మీశంభిరెడ్డి వారి సొంత ఖర్చులతో నిర్మించిన శ్రీ వీరగంగా తల్లి అమ్మవారి ఆలయంలో తొలి బోనం ఎత్తుకుని శ్రీ వీరగంగా దేవి అమ్మవారికి సమర్పించారు. అదేవిధంగా అమ్మవారి ఆలయం నిర్మించి 6వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయంలో భక్తుల నడుమ కేక్‌కట్ చేసి అమ్మవారికి 6వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు బాగా పండి గ్రామంలో మరింత అభివృద్ధి చెందాలని, ఎవరికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంపై శ్రీ వీరగంగా తల్లి అమ్మవారి దీవెనలు ఉండాలని వారు అమ్మవారికి తొలిమొక్కు మొక్కారు. అదేవిధంగా యాదవుల సంప్రదాయం ప్రకారం ఆటలాడుతూ పాటలు పాడుతూ అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌సీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, వీరంరెడ్డి వీరారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, శేఖర్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



**హుజూర్‌నగర్,జూన్30,(మనంన్యూస్):** కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ సూర్యపేట జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్ అన్నారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కార్పొరేట్ విద్యాసంస్థలను విద్యశాఖ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులను అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్షరాల లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల పైన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జీవో నెంబర్ 1,4291లను పాటించాలన్నారు. డీఈవో ఎంఈవో లాంటి విద్యాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనియడల బహుజన్ సమాజ్ పార్టీ ఎన్ని ఉద్యమాలు అయిన సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్ కొండమిది నర్సింహరావు, కార్యదర్శి నందిగామ గోవింద్, ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, కన్వీనర్ మెరుగు మట్టపల్లి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**తుంగతుర్తి, జూన్30(మనం న్యూస్):** రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆనంతరం పలువురు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై మాసం చివరి నాటికి ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి నివేధిక పంపినట్లు తెలిపారు. ప్రతి నెల మొదటి రోజునే ఉద్యోగులకు పింఛన్ అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పిఆర్సీ తక్షణమే పరిష్కరించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగస్తులు సమాజంలో సేవా కార్యక్రమాలు చేపట్టినప్పుడే గుర్తింపు లబిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య, చంద్రశేఖర్‌రావు, రవీందర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, ఓరుగంటి సత్యనారాయణ, మండల అధ్యక్షులు పాలవరపు సంతోష్, మేనేని సంపత్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, గుజ్జ పూలమ్మ, లలిత, సిస్టర్ రేణుక, సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్ లోకి మార్చి ఇంటి అనుమతులు ఇవ్వాలి

## చికిలం మెట్ల అశోక్

**చిట్యాల, జూన్ 30(మనం న్యూస్):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో 635 సర్వే నెంబర్ భూమిలో ఏర్పాటుచేసిన వెంచర్ల ఇళ్ల స్థలాలను పాత మాస్టర్ ప్లాన్ కమర్షియల్ జోన్ లో చేర్చడం వల్ల ఇండ్లు కట్టుకోవడానికి అనుమతులు రాక పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చిట్యాల గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు కొంతమంది పేద మధ్యతరగతి ప్రజలు గ్రామపంచాయతీ నుండి పర్మిషన్ తీసుకొని ఇండ్లు కట్టుకున్నారుని ,చిట్యాల మున్సిపల్ అయిన తర్వాత కమర్షియల్ జోన్ లోకి మార్చడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు ఇండ్లు కట్టుకోవడానికి మున్సిపల్ అనుమతులు రాక, ఇవ్వక పోవడం వల్ల ఇండ్లు కట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం, సంబంధిత అధికారులు పాత మాస్టర్ ప్లాన్ కమర్షియల్ జోన్ నుంచి తొలగించి, కొత్త మాస్టర్ ప్లాన్ ఏర్పాటుచేసి రెసిడెన్షియల్ జోన్ లోకి మార్చి ఇండ్లు కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వాలని, ముందస్తుగా ఇండ్లు కట్టుకున్న వారికి జీవితకాలం డబుల్ చార్జీలు పడకుండా చర్యలు తీసుకోవాలని, మేడం పాండు వెంచర్, శివయ్య మిల్లు వెంచర్ లో గతంలో ఇండ్లు కట్టుకున్న వారికి అక్కడ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, మరియు మిషన్ భగీరథ నల్లాలు లేని ఇండ్లకు వెంటనే మిషన్ భగీరథ నల్లాలు బిగించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్ ఆధ్వర్యంలో పదవ వార్డు ప్రజలతో మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి చిట్యాల మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి కి వినతి పత్రం ఇచ్చి , మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో మాట్లాడడం జరిగింది. ఈ వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, చిట్యాల మండల సహ ఇన్చార్జి జయార రామకృష్ణ , ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పురం ప్రశాంత్, తో పాటుగా పదో వార్డు ప్రజలు కాచం కృష్ణయ్య , గండమల్ల రాములు, కునూరు వెంకన్నగౌడ్, గుంటోజు జానాచారి, గుడిమెట్ల రాదయ్య , మోహన్ చారి, గుండెబోయిన మల్లయ్య , గడ్డం యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం లో మాట్లాడుతున్న తిరుమలేష్

**మోత్కూర్, జూన్ 30(మనం న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీ లోని 6 వ వార్డ్ ఇందిరానగర్ కాలనీలో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశానుసారం మోత్కూర్ ఆర్ ఐ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నాడు సమాజంలో జరిగిన అట్టడుగు వర్గాల వారిపై నెట్టబడిన అస్పృతలు అవమానాలు ఇంకా ఇప్పుడు కూడా ఉన్నాయా అటువంటి పరిస్థితులు మీకు ఎదురైతే తెలియచెయ్యాలి అంటూ నాడు కాలనీ వాసులకు పూర్వం ప్రభుత్వం ఇచ్చిన వ్యవసాయం భూమిలో సాగు చేసుకుంటుండగా దారి సమస్య ఉన్న విషయాన్ని ఆర్ ఐ దృష్టికి తీసుకపోగా వారు సానుకూలంగా స్పందించారు ఇందిరానగర్ కాలనీకి బూజులాపురం మెడికల్ సబ్ సెంటర్ 5 కిలోమీటర్ల దూరం ఉండడంతో రవాణా సౌకర్యం కూడా లేనందున ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోత్కూర్ మెడికల్ ఆఫీసర్ హేమంత్ కుమార్ ని కోరగా వారు సానుకూలంగా స్పందించి కాలనీలోని అంగనివాడి దగ్గర ప్రతి నెల ఏర్పాటు చేసే క్యాంప్ కు మోత్కూర్ నుండి ఒక డాక్టర్ ను పంపి కాలనీ వారికి వైద్యం అందేలా చూస్తానన్నారు. మోత్కూర్ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలల్లో ప్రవేశాలగురించి %ూూబొ% ప్రసన్న గారిని కోరగా ఆసక్తి ఉన్నవారు ఉంటే అడ్మిషన్లు ఇస్తామని వీటితోపాటు ప్రభుత్వం ఎస్సి,ఎస్టీ విద్యార్థులకు అనేక స్కీమ్ అందచేస్తున్న విషయాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక 6 వ వార్డ్ కౌన్సిలర్ వనం స్వామి గారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసన సభ్యులు. గాదరి కిశోర్ కుమార్ ఆశీస్సులతో దశలవారీగా వార్డ్ అభివృద్ధి చేస్తున్నామని ఇంకా కూడా చెయ్యాల్సిన ఉన్నాయని ఎమ్మెల్యే ఆశీస్సులతో చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న %జూష్త్రు% డాక్టర్ హేమంత్ కుమార్, %ఖంఃశీ% ప్రసన్న, మోత్కూర్ %ూూ×% పొలినేని కర్నాకర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, గ్రామస్తులు గడ్డం నర్సిహ్మ, కందుకూరు సాయిలు, జిట్ట సోమయ్య, కందుకూరి బిక్షం, దాసరి కనకయ్య, జిట్ట చింతయ్య, కందుకూరి నర్సయ్య, దాసరి చంద్రయ్య,గడ్డం మారయ్య, కందుకూరి సురేందర్, దాసరి నరేష్, జంగ నర్సయ్య, గడ్డం స్వామి దాసరి నవీన్ కుమార్,దాసరి యాదయ్య, బుషిపక వినోద్, సివ్వి నర్సింహ్మ, మహేష్,దాసరి కిష్టయ్య,%ఎ% లక్షయ్య, %ు% మల్లికార్జున్, మహిళలు మరియు రెవిన్యూ%డ%మున్సిపాలిటీ సిబ్బంది లు విక్రమ్ రెడ్డి, కందుకూరి లక్షయ్య, మత్స్యగిరి ఆశ వర్కర్లు %ు% రేణుక, %ఎ% లలిత, %ణ% వసంత తదితరులు పాల్గొన్నారు యాదాద్రి భువనగిరి %ణఎడవీజ% మెంబర్ దాసరి తిరుమలేష్ స్వగ్రామంలో పౌరహక్కుల దినోత్సవ వేదికలో పాల్గొన్న అధికారులకు వార్డ్ కౌన్సిలర్ వనం స్వామి గారితో గ్రామస్తులతో కలసి శాలువలతో సన్మానించారు.



# జీవో నెంబర్ 46 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి:పిల్లుట్ల శ్రీనివాస్

**కోదాడ,జూన్ 30మనం న్యూస్:** నీళ్లు,నిధులు,నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమైన నిరుద్యోగ సమస్యను గత తొమ్మిది సంవత్సరాలుగా పట్టించుకోకుండా ఎన్నికల సంవత్సరంలో భాగంగా నామమాత్రపు నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగ యువతను మోసగిస్తూ కాలం వెల్లదీస్తుందని కోదాడ నియోజకవర్గ బీఎస్పీ ఇన్చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పిల్లుట్ల శ్రీనివాస్ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ టీఎస్పిఎస్సి నియామకాన్ని పక్క దారిన పట్టించేందుకు జీవో నెంబర్ 46 ని తెర మీదకి తీసుకువచ్చి మరోసారి తెలంగాణ నిరుద్యోగ యువతని రోడ్డు పాలు చేస్తుందని తెలిపారు. దీనివల్ల హైదరాబాద్ సైబరాబాద్ రాచకొండ మూడు జిల్లా వారికి 53%.. మిగిలిన 12 జిల్లాలకు 43% ఇవ్వడం వలన ఖమ్మం ములుగు ఆదిలాబాద్ సూర్యపేట ఇంకా కొన్ని జిల్లాల్లో 130 మార్కులు వచ్చిన జాబ్ వచ్చే పరిస్థితి కనబడడం లేదు... కానీ హైదరాబాదులో 80 మార్కులకే జాబ్ వచ్చే పరిస్థితి ఉంది అని తెలిపారు. 90000 మంది దరఖాస్తు చేసుకోగా ప్రిలిమ్స్,మెయిన్స్ దాటుకొని ఎంతో వేయ ప్రయాసలకు లోనై ఉద్యోగం వస్తది అని ఆశతో ఉండగా ఈ ప్రభుత్వం వారి ఆశలపై నీరు జరిగింది అని తెలిపారు. ప్రధానంగా ఎక్కువగా దరఖాస్తు చేసుకున్న సూర్యాపేట జిల్లాకు 142 పోస్టులు రాగా రిజర్వేషన్ పద్ధతిలో కేటాయిస్తూ జిల్లా వ్యాప్తంగా 6000 అభ్యర్థులలో బీసీలకు 70 పోస్టులు రాగా ఎస్సీలకు 20 ఈడబ్ల్యూసి కి కూడా 14 పోస్టులు భర్తీ చేసేలా తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇలాంటి ప్రతి అంశంలోనూ నిరుద్యోగులను ముప్పు తిప్పలు పెడుతున్నారు అని తెలిపారు. రాబోయే ఎన్నికలలో ఏదైతే నిరుద్యోగ యువత ఉన్నారో రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. బహుజన రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఉపాధి కలిగేలా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖచ్చితమైన ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల బీఎస్పీ అధ్యక్షులు అనంత శ్రీనివాస్ గౌడ్,నియోజకవర్గం బివిఎఫ్ కన్వీనర్ శెట్టి వెంకటేష్ గౌడ్,టిఎస్పిఎస్సి దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



## పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నిక

**ఆత్మకూర్(ఎం), జూన్ 30 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలంలోని పల్లెపహడ్ గ్రామంలో పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. పల్లెపహాడ్ ఆత్మకూర్ ఎం మండలంలో నూతనంగా డైరెక్టర్లుగా పోకల బిక్షపతి, కాలే మల్లేష్ సిపిఐ, మరియు చైర్మన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోకల బిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుబ్బురు వెంకటేశం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి యూసుఫ్, పిఎసిఎస్ బ్యాంక్ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి, మాజీ సర్పంచులు పోరండ్ల లింగయ్య, కుసుమాని హరిశ్చంద్ర, మాజీ పాల సంఘం చైర్మన్లు కొత్తపెల్లి కృష్ణమూర్తి, తోకల రెడ్డి, పందుల రవి, సిపిఐ నాయకులు సుబ్బురు వెంకటేశం, ఇందూరు ఉమేష్, కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్, దాసరి ఎలేందర్, కొత్తపెల్లి రవి, సుగురు హరిబాబు, ఇందూరి నరేష్, పందుల సుధాకర్, ఉపేందర్ మరియు పాల సంఘం డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యం

### క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తం

### శక్తి కేంద్రాల ఇంచార్జ్లు వాసుదేవ్,గురునాథ్ రెడ్డి



**మిర్యాలగూడ జూన్ 30 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా పార్టీ లో లీడర్లు,కార్యకర్తలు శ్రమించాలని మిర్యాలగూడ పట్టణ, రూరల్, అడవిదేవులపల్లి, దామరచర్ల,వేములపల్లి, మాడ్గులపల్లి మండల శక్తి కేంద్రాలు ఇంచార్జ్ లు వాసుదేవ్, గురునాథ్ రెడ్డి, శ్రీనివాస్ కల్యాణ,అమర్ నాథ్ అన్నారు.మేరా బూత్ మజ్బూత్లో భాగంగా కర్నాటక స్టేట్ నుంచి విచ్చేసిన ఇంచార్జ,స్థానిక నేతల మీటింగ్ శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేట్ లీడర్ సాధినేని శ్రీనివాసరావు, అసెంబ్లీ పాలక్ కవిత దశరథరాజ్ అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్ తో కలిసి సూచనలు చేశారు.ఆరు రోజుల పాటు పర్యటించి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పనులపై ఇంటింటి ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పార్టీలోని అన్ని విభాగాల నేతలు ఇంటింటి పర్యటనను సక్సెస్ చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు పులి విద్యాసాగర్,దొండపాటి వెంకట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాం రెడ్డి తదితరులున్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న బిజేపి నాయకులు



**మోత్కూర్, జూన్ 30(మనం న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో సాధించిన విజయాలు పురోగతిపై శుక్రవారం ఇంటింటికి బిజెపి కార్యక్రమం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పోతాయి గడ్డ 7 8 వ బూతుల్లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్వల్పకాలిక విస్తారక్ బోనం రామ్ రెడ్డి పాల్గొని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ కొనటం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు ప్రధాన కార్యదర్శులు సజ్జనం మనోహర్ మరాటి అంజయ్య కొప్పుల మధు లెల్లెల బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు రోశయ్య కుటుంబానికి బీర్ల ఐలయ్య ఆర్థిక సహకారం

**ఆత్మకూరు(ఎం), జూన్ 30 (మనం న్యూస్):** ఆత్మకూరు గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మాంద్ర రోశయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మృతి చెందగా శుక్రవారం వారి స్వగృహంలో మృతుడు రోశయ్య భౌతిక దేహానికి స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య సహకారంతో 5000 వేల రూపాయల నగదును తక్షణ సహాయం కింద అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు వేముల లావణ్య నర్సింహ, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, బొంత అంజయ్య, నాగం శ్రీరాం రెడ్డి, చిత్తర్ల అనిల్, గుండెగాని కిరణ్, యాస సుభాష్ రెడ్డి, పైల్ల మహేష్, దిగోజు భరత్, ఎలగందుల పవన్, పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ పిసి మహాలనబీస్ 29వ జయంతి

**భువనగిరి, జూన్ 30 (మనం న్యూస్):** సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గొప్పదని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జూన్ 29న ప్రొఫెసర్ పి.సి. మహాలనబీస్ జయంతి పురస్కరించుకొని 17వ జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.సి.మహాలనబీస్ దేశానికి ఒనగూరే వనరుల కోసం, వాటి గణాంక వివరాల ప్రాధాన్యత కోసం ఆయన చేసిన కృషి గొప్పదని అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జూన్ 29 న భారత ప్రభుత్వం జాతీయ గణా%శీ%కాల దినోత్సవం జరుపుకుంటున్నదని, సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గురించి అవగాహన కల్పించడానికి ఈ రోజును జరుపుకుంటున్నామని తెలిపారు. రోజువారి జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడంలో గణాంకాలు ఎలా సహాయపడతాయో అన్న విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని, జాతీయ గణాంకాల దినోత్సవం 2007 సంవత్సరము నుండి జరుపుకుంటున్నామని అన్నారు. గణాంక దర్శినిలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎకానమీ, సోషల్ సెక్యూరిటీ తదితర అన్ని శాఖలకు సంబంధించిన అంశాలు వివరంగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గణాంక దర్శిని (డిస్ట్రిక్ట్ హ్యాండ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022) పుస్తకాన్ని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా నాయక్, స్టాటిస్టికల్ అధికారి రాజ్యం, ఉపగణాంక అధికారులు, మండల ప్లానింగ్, స్టాటిస్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.




# కరెంట్ షాక్ తో కాంట్రాక్ట్ కార్మికుడు దుర్మరణం

- డీఈ ఆఫీస్ను ముట్టడించిన బాధిత కుటుంబ సభ్యులు,దళిత సంఘాల నేతలు
- గంటన్నర పాటు ధర్నా,నిలిచిన ట్రాఫిక్

**మిర్యాలగూడ జూన్ 30 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో విధులు నిర్వర్తించే జూనియర్ లైన్ మెన్ రాగ్యా నాయక్ ఆదేశాలతో ఇదే ప్రాంతంలోని ఓ పోలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ వద్ద రిపేర్లు చేపట్టిన కాంట్రాక్ట్ కరెంటు(కార్మికుడు) హెల్పర్ బైరం నరేష్(32) ఈ నెల 29వ తేదీన కరెంట్ షాక్ తో మృతి చెందారు. కాగా మృతుడి భార్య మమత తన తొమ్మిది నెలల బాబుతో పాటు ఇతర బాధిత కుటుంబ సభ్యులు, మాల మహానాడు ఆధ్వర్యంలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం మిర్యాలగూడ పట్టణంలోని విద్యుత్ డీఈ ఆఫీస్ ను ముట్టడించి,అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, దళిత సంఘం నేతలు మాట్లాడారు. ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎల్ సీ విషయంలో నిర్లక్ష్యం కారణంగానే నరేష్ మృతి చెందాడని ఇందుకు విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సుమారు గంటన్నర పాటు ధర్నా చేపట్టడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది.పోలీస్ ల జోక్యంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు యర్రమళ్ల దినేష్,తాళ్లపల్లి రవి, బెజ్జం సాయి తదితరులు ఉన్నారు.



# యువకులకు వాలీబాల్ కిట్ అందజేత

**ఆత్మకూర్ (ఎం), జూన్ 30 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామం యువకులకు గ్రామ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్ శుక్రవారం వాలీబాల్ కిట్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు సాయికుమార్, కందుల సంతోష్ ,సంపత్ ,మహేష్, నవీన్ ,నరేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచితంగా బస్సుపాసులను అందజేసిన మాజీ ఎంపీటీసీ వెంకటేష్



**బీబీనగర్:జూన్30, (మనం న్యూస్) :** మండలంలోని భట్టుగూడెం గ్రామ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఇతర గ్రామాల విద్యార్థిని, విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో స్థానిక ఎంపీటీసీ దాసమోని వెంకటేష్ ఉచితంగా బస్సుపాసులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తన సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులకు బస్సు పాసులను అందించడం పట్ల పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు వెంకటేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి, ఆర్టీసీ మండల ఇంచార్జీలు నరసింహ, మహర్షి, నాయకులు వరికుప్పల రామాంజనేయులు, పల్ల హరినాథ్ రెడ్డి, మేకల మహేందర్, మధు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్పిఎస్సి గ్రూప్ 4 పరీక్షలకు సర్వం సిద్ధం



**నాగార్జునసాగర్ జూన్ 30 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలలో గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు టిఎస్పిఎస్సి సర్వం సిద్ధం చేసింది ఈ ఐదు పరీక్ష కేంద్రాలకు గాను హిల్ కాలనీలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో మొత్తం 264మంది అభ్యర్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 336 మంది అభ్యర్థులు, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో 360 మంది అభ్యర్థులు, పైలాన్ కాలనీలోని డి ఏ వి హై స్కూల్ లో 120 మంది అభ్యర్థులు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 240 మంది అభ్యర్థులు మొత్తం అన్ని సెంటర్లలో కలిపి 1270 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని మండల రెవెన్యూ ఆఫీసర్ సైదులు తెలిపారు. గ్రూప్ 4 పరీక్ష ప్రారంభం కావడానికి 15 నిమిషాల ముందే గేట్లు మూసివేస్తారని . అందువల్ల నిర్ణీత సమయానికి ముందే అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తాసిల్దార్ సైదులు తెలిపారు.

## అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టిన బైక్

### ఒకరి దుర్మరణం,మరొకరికి గాయాలు

**మిర్యాలగూడ జూన్ 30 (మనం న్యూస్) :** బైక్ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడిన సంఘటన శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం బాదలాపురం స్టేజీ వద్ద మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం పూర్ణియ జిల్లా చాంద్ పూర్ భంగా మండలం టోలా టాప్రా గ్రామానికి చెందిన మహేష్ కుమార్(26) మిర్యాలగూడ మండలం .. యాద్గార్ పల్లి గ్రామంలోని లక్ష్మీ ప్రసన్న రైస్ ఇండస్ట్రీస్ లో హమాలిగా పనిచేస్తున్నాడు. ఇదే క్రమంలో బీహార్ కి చెందిన సహా కార్మికుడు బినోద్ కుమార్ తో కలిసి కూరగాయలు తెచ్చుకునేందుకు మిర్యాలగూడ టౌన్ కు బైక్ పై బయలు దేరాడు. ఈ నేపథ్యంలో బాదలాపురం స్టేజి వద్ద బైక్ అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన బినోద్ కుమార్ ను స్థానికులు మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా మృతునికి ఏడాది క్రితమే వివాహమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

# అన్ని దానాల కన్నా గొప్ప దానం రక్తదానం:ఎంబీఎం ట్రస్ట్

**కోదాడ,జూన్ 30మనం న్యూస్:**అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం ఈ రక్తదానం వలన ఒకరి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు తెలిపారు. సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర బండపాలెం గ్రామానికి చెందిన మాతంగి కాంతమ్మ కి ఎమర్జెన్సీ ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఏ పాజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్లు తెలపడంతో ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యులైన కర్మన్ ఘాట్ హైదరాబాదుకు చెందిన కె సాగర్,జె క్రాంతి కుమార్ లు వారికి బ్లడ్ ఇచ్చినారు.ఈ సందర్భంగా ఎంబిఎం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఎంబీఎం బ్లడ్ డోనర్స్ గ్రూపు ద్వారా ఎంతో మందికి రక్తం అందించడం జరిగిందని తెలిపారు.ఈ రక్తాన్ని డైరెక్ట్ గా పేషెంట్ కి అందించడం జరుగుతుందని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా



నిలుస్తామని తెలిపారు. ఈ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ



కార్యక్రమంలో ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్పహార వితరణ చేస్తున్న జిల్లా గవర్నర్ తీగల మోహన్రావు

## – సేవ కార్యక్రమాలకు సహకరించడం అభినందనీయం – జిల్లా గవర్నర్ తీగల మోహన్ రావు

**నల్లగొండ, జూన్ 30 (మనం ప్రతినిధి ):**

లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవ కార్యక్రమాలకు సహకరించడం ఎంతో అబినందనీయమని జిల్లా గవర్నర్ తీగల మోహన్రావు అన్నారు.లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఈ నిర్వహిస్తున్న మిల్స్ అన్ వీల్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం నేటికీ 360 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలోని నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు క్లబ్ ల చార్టర్ ప్రెసిడెంట్లు,సభ్యులు పాల్గొన్నారు నూతనంగా ఏర్పాటు చేయబడిన లైన్స్ క్లబ్ ఆఫ్ తిప్పర్తి చార్టర్ ప్రెసిడెంట్ లయన్ గుండా సత్యనారాయణ, లయన్స్ క్లబ్ నల్లగొండ జేమ్స్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ వంగాల రామ్మోహన్, లైన్స్ క్లబ్ నల్గొండ న్యూ లైఫ్, లైన్స్ క్లబ్ సభ్యులు మీల్స్ ఆన్ విల్స్ కో ఆర్డినేటర్ కోడె సతీష్ కుమార్, సహాయ కోఆర్డినేటర్ డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు, సింహాద్రి శివశంకర్ ,జెల్లా దశరథ, చిలుకూరి రామకృష్ణ, గట్టుపల్లి అశోక్ రెడ్డి ,మందడి నర్సిరెడ్డి, వివిధ క్లబ్ అధ్యక్షులు, జోన్ చైర్మన్




అలుగుబెల్లి అది రెడ్డి ,గట్టుపల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ఇష్టరాజ్యం

## పాఠ్యపుస్తకాల పేరుతో దోపిడి

**చండూర్, జూన్ 30 (మనం న్యూస్ ) :**

ప్రైవేటు పాఠశాల ఇష్టారాజ్యం పాఠ్యపుస్తకాలు సామాగ్రి పేరుతో దోపిడి చండూరు మండలంలో విద్యా వ్యాపారం విద్యార్థ సంఘాల ధర్నా చేస్తున్న స్పందించని అధికారులు పాఠశాలలో ప్రారంభమయ్యాయి అదే సమయంలో విద్యా వ్యాపారం జోరుగా సాగుతుంది ఓవైపు విద్యార్థి పుస్తకాలు దుస్తులు బోట్లు కొనుగోలు మరోవైపు ఫీజుల మాట తల్లిదండ్రులపై ఒకసారి భారం పడింది ప్రైవేట్ పాఠశాలలో పాఠ్య రాత పుస్తకాల పేరిట పేరట నిలువు దోపిడి చేస్తున్నారు బయట మార్కెట్లో కొనడానికి ఒప్పుకోరు వారు చెప్పిన పబ్లిషర్ పుస్తకాలను కొనాలని అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు ప్రత్యేక పుస్తక విక్రయశాల తో ఒప్పంద కూర్చుని వ్యాపారం సాగిస్తున్నారు ప్రత్యేక వారాలలో వేసే దుస్తులకు రూపాయలు వేలలో వసూలు చేస్తున్నారు అన్ని కొంటేనే పాటి పుస్తకాలు ఇస్తామని చెప్తున్నారు వీటితో పాటు అదనంగా ఐఐటి నీట్ సిలబస్ పేరుతో దోపిడీ చేస్తున్నారు 2018 జీవో ఒకటిని విడుదల చేస్తూ పాఠ్యపుస్తకాలకు బరువు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది అయినా ఆ నిబంధన ఏది పాటించకుండా పాఠశాల యాజమాన్యం ప్రవర్తిస్తుంది ప్రస్తుతం ఒకటి నుంచి ఐదో క్లాస్ చదివే విద్యార్థులకు పుస్తకాల బరువు 6 నుండి 12 కిలోల ఉంటుంది విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టాయి అయినా విద్యాశాఖ అధికారులు తనిఖీలు జాప్యం చేస్తున్నారు ఒకవేళ తనిఖీలు చేపట్టిన హెచ్చరికల పేరుతో సరిపెట్టుకుంటున్నారు




# గ్రూప్ 4 పరీక్ష ఏర్పాట్లు పూర్తి



**తిరుమలగిరిజూన్ 30 మనం న్యూస్:** నేడు జరుగనున్న టిఎస్పిఎస్సి గ్రూప్ 4 పరీక్షలు నిర్వహించే కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేశామని చీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు. శుక్రవారం విధులు నిర్వహించే సిబ్బందికి సూచనలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పట్టణంలోని అనంతారం మోడల్ స్కూల్ లో 384 మంది, ఫాతిమా హైస్కూల్ 240 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభ్యర్థులు సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాలకు అనుమతించరని తెలిపారు. ఉదయం 10 గం. ప్రారంభమయ్యే పరీక్షకు, అభ్యర్థులు 9:45 గం. ముందే కేంద్రాల వద్దకు చేరుకోవాలని, లేకుంటే పరీక్ష కేంద్రం గేట్లు మూసి వేస్తామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షా కేంద్రం చీఫ్ రామాంజానేయులు తదితరులు పాల్గోనారు.

# ఎమ్మెల్యేను కలిసిన సుదగాని మల్లేష్ గౌడ్



**ఆత్మకూర్ (ఎం), జూన్ 30 (మనం న్యూస్)** గౌడ సంఘం అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన సుదగాని మల్లేష్ గౌడ్ శుక్రవారం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని కలువడం జరిగింది. గౌడ సంఘం భవనం నిర్మాణం చేపట్టాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పనిని త్వరగా మొదలు పెట్టమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య, ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎరకల స్వామి, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, జిల్లా నాయకులు మోతే యాదిరెడ్డి, సుధాగాని లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మైసయ్య మరణం పార్టీకి తీరని లోటు



**మునుగోడు జూన్ 30 మనం న్యూస్:**మైసయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ లు అన్నారు. మండల పరిధిలోని కొంపెల్లి గ్రామపంచాయతీకి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు జీడిమెట్ల మైసయ్య గురువారం అకాల మరణం చెందారు. శుక్రవారం ఆయన పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భవిష్యత్తులో ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోయపర్తి సురేందర్, బిఆర్ఎస్ నాయకులు డోకూరు వేణుగోపాల్ రెడ్డి, మొగుదాల శ్యామల, బోయపర్తి సైదులు, జీడిమడ్ల వెంకటేష్, చింతల శ్రీను, రాజు, లింగస్వామి, సురేష్ , జీడిమడ్ల నాగరాజు, గణేష్ ,శ్రీకాంత్, జీడిమడ్ల శ్రీను, పెంటయ్య ,నాయకులు కార్యకర్తలు పాల్గన్నారు.

# అర్హులందరికి దళితబంధు, గృహలక్ష్మీలు ఇవ్వాలి

**పాలకీడు,జూన్30,(మనంన్యూస్):** నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, గృహలక్ష్మీ పథకాలు అందించి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని ఎంపీటీసీ మీసాల ఉపేందర్ కోరారు.శుక్రవారం మండల పరిధిలోని నాగిరెడ్డిగూడెం గ్రామపంచాయితీ ఆవాస గ్రామం బెట్టేగూడెంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామంలో దళితులు రోజువారి కూలి పనులు చేసి దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, చాలామందికి పక్క గృహాలు లేవని వారందరికి దళితబంధు, గృహలక్ష్మీ పథకాలు అందించాలని, చాలా కుటుంబాల వారు వివాహం అయి పిల్లలు ఉన్నవారికి కూడా ఆహారభద్రత కార్డులు ప్రభుత్వం మంజూరు చేయలేదని, కాని గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తుకు ఆహారభద్రత కార్డు ఉండాలని నిబంధన ఉండటంతో చాలామంది అ ఎ ్ కా శ ్ ం కోల్పోతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, గ్రామస్తులు ప్రభుత్వ విద్యా, ఆరోగ్య,ఇతర సేవలను వి ని యె ా గి ం చ ు కో వా ల న్నా ర ు. ఎస్ఐఎం లింగయ్య మాట్లాడుతూ.... గ్రామంలో ఎవరైన కుల, వర్ణ, వర్గ, వివక్షా చూపిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ చిలకరాజు నర్సయ్య, పంచాయితీ కార్యదర్శి అనూష, ఫీల్డ్ అసిస్టెంట్ కోటయ్య, గ్రామపెద్దలు మంద నాగయ్య, సైదులు, శ్రీను, అరోను, కోటయ్య, సైదిరెడ్డి, దాసు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరాంసాగర్ జలాలు ఇచ్చింది కాంగ్రెస్

**తుంగతుర్తి, జూన్30(మనం న్యూస్):** తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆర్టీ ఆధ్వర్యంలో ఈప్రాంతానికి నీళ్లు వచ్చాయని చెప్పారు. గోదావరి జలాలు బీఆర్ఎస్ నాయకులు తాము తీసుకొచ్చామని చెప్పుకోవడం మందికి పుట్టిన బిడ్డను ఎత్తుకొని ముద్దాడిన సామెతలా ఉందన్నారు. శ్రీరాంసాగర్ జలాల కోసం మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. దామోదర్‌రెడ్డి అనేక ఉద్యమాలు చేసి గోదావరి నీళ్లు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 2009 వెలిశాల ప్రాంతంలో శ్రీరాంసాగర్ కాలువను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తో జలాలు పూజచేసి ప్రారంభించినప్పుడు ఈమంత్రి ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నారో వారే గుర్తు తెచ్చుకోవాలన్నారు. తుంగతుర్తి ప్రగతి నివేదన సభ కాదని ప్రగతి నిరోధకుల సభ అన్నారు. కేటీఆర్ మాట్లాడుతుండగానే ప్రజలు సభా ప్రాంగణం నుంచి బయటికి వెళ్లడమే దీనికి నిదర్శనం అన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు వై. నరేష్, పట్టణశాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎంపీటీసీ జుమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్, హఫీజు, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద వృద్ధురాలి వైద్యానికి మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ చేయూత

**మోత్కూర్, జూన్30(మనం న్యూస్):** మోత్కూర్, మున్సిపల్ కేంద్రంలోని అన్నెపు వాడకు చెందిన అన్నెపు పిచ్చమ్మ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ, వైద్యానికి డబ్బులు లేక నిస్సహాయ స్థితిలో ఉండగా మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన గ్రూప్ దాతలు చేయూతనిచ్చి నిరుపేద వృద్ధురాలికి అండగా నిలిచారు. గ్రూప్ సభ్యులు, దాతలు అందించిన రూ.22,500 చెక్కును శుక్రవారం పిచ్చమ్మ కుమార్తె మంగకు భాను ఆటోమొబైల్స్ యజమాని సుదగాని యాదగిరి ,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి వారాల యాదగిరి ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని ,ఎన్నో కుటుంబాలకు నిస్సహాయ స్థితిలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారని ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. వాట్సాప్ గ్రూపు జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు ధబ్బేటి సోంబాబు ,గంధం శ్రీనివాసరావు ,కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కోమటి మచ్చగిరి, ఇండ్ల రాంప్రసాద్, మెట్టు గణేష్, బోయిని వెంకట్, మొరిగాల శ్రీనివాస్, కోమటి జనార్ధన్, నల్ల మధు ,కడమంచి రమేష్ ,అన్నెపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**నల్గొండ- జూన్ 30( మనం న్యూస్ ) :** బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఎల్.పి. టీ మార్కెట్ (ఎస్-30) నందు పత్రికా విలేకర్ల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు అర్. కృష్ణయ్య తెలంగాణ రాష్ట్రం లో 33 జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ నందు శాంతియుతంగా ర్యాలీ ,కలెక్టరుకు, అర్. డి.ఓ కు, ఎం.అర్.ఓ కు, వినతి పత్రం ఇవ్వాలని పిలుపుని ఇవ్వడం జరిగింది. నల్గొండ జిల్లాలో అన్ని రెవెన్యూ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో ధర్నా మరియు మేమొరండాలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం, విధ్యార్ధి సంఘం, యువజన సంఘం, మహిళా సంఘాలు పాల్గొని ఈ క్రింది 13 డిమాండ్ల తో కూడినటువంటి ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు.

1) మైనారిటీ విద్యార్థుల గత రెండు సం. ఫీజుల బకాయిలు 5 వేల కోట్లు వెంటనే చెల్లించాలి.

2) ఇంజినీరింగ్ - పి.జి డిగ్రీ - ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే %దీజ/జుదీజ --% విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలి.

3) - కాలేజి హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను నెలకు 1500 నుండి 3 వేలకు, పాటశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను 1100 నుంచి 2 వేలకు పెంచాలి.

4) కాలేజి విద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలి.

5) బి.సిలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి గురుకుల పాటశాలలు - 50 డిగ్రీ కాలేజిలు మంజూరు చేయాలి.

6) విద్యార్థులకు 300 కాలేజి హాస్టళ్ళు కొత్తగా ప్రారంబించాలి.

7) దరఖాస్తు చేసిన విదేశీ విద్యార్థుల0దరికి "స్టై ఫండు" మంజూరు చేయాలి

8) బి.సి కాలేజి హాస్టళ్లకు, గురుకుల పాటశాలలకు స్వంత భవనాలు నిర్మించాలి.

9) కోర్సులు చదివే వారికీ ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలు చేయాలని కోరారు.

10) బి.సి స్టడీ సర్కిల్ బడ్జెట్ ను 200 కోట్లకు పెంచాలి.

11) 20 వేల కోట్లతో బిసి సబ్-ప్లాన్ ఏర్పాటు చేయాలి.

కు12) జూనియర్ అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండు రూ. వెయ్యి నుంచి రూ. 10 వేలకు స్టై ఫండ్ పెంచాలి.

13) బి.సి సంక్షేమ శాఖలో అవినీతిని అరికట్టాలి.

ఈ కార్యక్రమములో బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన సైదులు ,కర్నాటి యాదగిరి ,దుర్గ ,చొల్లేటి లక్ష్మణాచారి ,పగిళ్ల కృష్ణ ,రామలింగయ్య యాదవ్ , వల్లకీర్తి శ్రీనివాస్ ,రవీంద్రాచారి ,రుద్ర లక్ష్మీనారాయణ ,రమేశ్ యాదవ్ ,వేణు చారి ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## జులై 2న జరిగే జన గర్జన సభను విజయవంతం చేయండి...

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వనమా గాంధీ...

**అన్నపురెడ్డిపల్లి జూన్ 30 ( మనం న్యూస్ ):**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరబోయే సందర్భంగా జరిగే జన గర్జన సభను విజయవంతం చేయాలని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికగా ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జన గర్జన సభను విజయవంతం చేయాలని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.